సంపుటి :02 సంచిక :98 పేజీలు :05

వెల ₹5

అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

ఉష్ణోగ్రతలు
కనిష్ఠం : 27
గరిష్ఠం : 35

మంగళవారం 03 , జూన్ 2025

## చేతివాటం ప్రదర్శిస్తే
# కటకటాలకు పంపిస్తా

- ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- సొంత ఇంటి కలల సాధం ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమని వెల్లడి
- పదేళ్ల పాలనలో ఒక్క ఇల్లు ఇవ్వని ఘనత గత పాలకులదని ధ్వజం
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 336 మందికి మంజూరు పత్రాలు పంపిణీ

03



## చోరీలపై
# ఫోకస్ పెట్టండి

- సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించండి
- నేర సమీక్ష సమావేశంలో వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్

03

## తల్లితో వివాహేతర సంబంధం
# కూతురిపై లైంగిక దాడి



- ప్రియుడికి సహకరించిన తల్లి
- నిలదీసిన గ్రామస్తులపై కత్తులతో దాడికి యత్నం
- పోలీసులకు సమాచారం ఇచ్చిన గ్రామస్తులు
- పోలీసుల అదుపులో నిందితులు?

తల్లితో అక్రమ సంబంధం పెట్టుకున్న వ్యక్తి ఆమె కూతురిపై కన్నేశాడు. దీంతో ప్రియుడి కోరికను తీర్చేందుకు ప్రియురాలు తన కూతురిని బలి చేసిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మేదరమట్ల గ్రామంలో చోటుచేసుకుంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం మేదరమట్ల గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి టేకుమట్ల మండలం అంకుశాపురం గ్రామానికి చెందిన ఓ మహిళ తో 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు జన్మించారు. అయితే 5 ఏళ్ల క్రితం ఆ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు ఆయన చనిపోయాక భార్య కూలి పనులు చేసుకుంటూ తన చిన్న కుమార్తెతో మేదరమట్ల గ్రామంలో జీవిస్తోంది. పెద్ద కుమార్తెను తన తల్లి గారి ఇంటి వద్ద ఉంచింది. ఈ క్రమంలో మేదరమట్ల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి భార్య ఎనిమిదేళ్ల క్రితం చనిపోవడంతో.. ఒంటరిగా ఉన్న ఆయన కూతురుతో ఉంటున్న మహిళ పై కన్నేశాడు. ఆమెతో వివాహేతర సంబంధం పెట్టుకుని ఆమె చిన్న కూతురుపైనా కన్నేశాడు. దీంతో ప్రియుడి కోరికను ఎలాగైనా తీర్చాలని, కన్న కూతురిని ప్రియుడి వద్దకు పంపింది. ఆ మైనర్ బాలిక ఒప్పుకోకపోవడంతో.. ఆ బాలిక కాళ్లను తాళ్లతో నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ బాలికపై ప్రియుడు లైంగిక దాడి చేశాడు. ఇందుకు తల్లి సహకరించింది. విషయం తెలిసిన గ్రామస్తులు నిలదీయగా కత్తులతో దాడి చేసేందుకు యత్నించినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. – అక్షరదర్బార్, మొగుళ్లపల్లి

05

# నాలా కన్వర్షన్ నై



బొల్లికుంట వద్ద చెన్నారం రోడ్డులో సుమారు ఐదు ఎకరాలతో నాన్ లేఅవుట్ వెంచర్

మామునూరు ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణకు ఇన్నాళ్లు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. ఈ ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణ కోసం ఇటీవల కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. అవసరమైన భూమిని కేటాయిస్తే నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణకు అవసరమైన 253 ఎకరాల భూమిని సేకరించే పనిలో నిమగ్నమైంది. ఇందులో భాగంగా భూములను కోల్పోయే రైతులను ఒప్పించే ప్రక్రియ తుది దశలో ఉన్నట్లు తెలిసింది. ఇదిలా ఉంటే ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణ ప్రకటనతో మామునూరు ప్రాంతంలో ఒక్కసారిగా రియల్ ఎస్టేట్ బిజినెస్ ఊపందుకుంది. రియల్టర్లు జోరు పెంచారు. తమ వ్యాపారాన్ని విస్తృతం చేయటంలో పోటీ పడుతున్నారు. ఈ క్రమంలో మామునూరు సహా ఎయిర్ పోర్ట్ పరిసర గ్రామాల్లోని వ్యవసాయ భూములను కొనుగోలు చేసి వెంచర్లుగా తీర్చిదిద్దుతున్నారు. వీరిలో కొందరు ప్రభుత్వ అనుమతులతో లేఅవుట్ వెంచర్లను రూపొందిస్తుండగా ఎక్కువ మంది నాన్ లేఅవుట్ వెంచర్లను తయారు చేస్తున్నారు. విచిత్రమేమిటంటే కొందరు రియల్టర్లు కనీసం వ్యవసాయ భూములను నాలా కన్వర్షన్ (వ్యవసాయేతర భూములు)గా మార్చకుండానే వెంచర్లను ఏర్పాటు చేసి ప్లాట్లు సేల్ చేస్తున్నారు. ఈ అక్రమ దందాపై అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు.- అక్షరదర్బార్, వరంగల్

02

- వెంచర్ కు ఓ పేరు పెట్టి ఆకర్షణీయమైన బ్రోచర్ తో మార్కెట్ లోకి
- కొనుగోలుదారులను సంప్రదిస్తున్న ఏజెంట్లు.. ఇప్పటికే 10కిపైగా ప్లాట్లు సేల్
- అయితే వెంచర్ లోని భూమి కనీసం వ్యవసాయేతర భూమిగా మారని వైనం!
- అంతేకాదు వెంచర్ భూమిపై ఇప్పటికీ రియల్టర్లు పాసు బుక్కులు పొందని పరిస్థితి

వ్యవసాయ భూమిలో చుట్టు ప్రహరీ, టెంపరరీ రోడ్లు, హద్దురాళ్లతో ప్లాట్లు

## హక్కులు కల్పించి
# పట్టాలు ఇస్తాం

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- బుద్ధారం గ్రామంలో రెవెన్యూ సదస్సు
- హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

04



## పునరావృతమైతే
# సహించేది లేదు

- మల్లక్కపేట ఆలయంపై అధికారుల నజర్
- సమావేశంలో అక్రమాలపై హెచ్చరిక

04



# ప్రేమ విఫలం యువకుడి ఆత్మహత్య

**- వాడగూడెం గ్రామంలో ఘటన**



అక్షరదర్బార్, వెంకటాపురం(నూగూరు): ప్రేమ విఫలం కావడంతో ఒక యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం.. మండలం లోని బెస్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని వాడగూడెం గ్రామానికి చెందిన బేగ విజయ్ (22) ఎలక్ట్రిషన్ గా పని చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తూ ఉండేవాడు. గత నాలుగు నెలలుగా ఒక అమ్మాయిని ప్రేమించిన విషయమై తనలో తను మదన పడుతూ దిగులుగా ఉంటూ, కుటుంబ సభ్యులు ప్రేమించిన అమ్మాయి ఎవరని అడిగితే కూడా చెప్పకుండా బాధపడేవాడు. ఈ క్రమంలో ఈ నెల 2న రాత్రి ఒక్కడే ఇంటి బయట పడుకొని తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో కుటుంబ సభ్యులు నిద్ర లేచి చూసే సరికి ఇంట్లో దూలంపై ఉన్న ఇనపరాడుకి నులితాడుతో ఉరివేసుకొని చనిపోయాడని, మృతుడు కొంతకాలంగా తాను ప్రేమించిన అమ్మాయి విషయంలో మదనపడుతూ జీవితం విరక్తి చెంది క్షణిక ఆవేశానికి గురై ఇంట్లో ఉరివేసుకొని చనిపోయినట్లు మృతుని తండ్రి బేగ సమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# 8 ఇసుక ట్రాక్టర్ల పై కేసులు



అక్షర దర్బార్ చిట్యాల : చిట్యాల మండలం నుండి ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక ను అక్రమంగా తరలిస్తున్న కాల్వపల్లి, అందుకు తండా, నేరేడుపల్లి గ్రామాలకు చెందిన ఎనిమిది ఇసుక ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసి చేసినట్టు చిట్యాల ఎస్ ఐ శ్రవణ్ కుమార్ తెలిపారు. అదుపులో కి తీసుకున్న ట్రాక్టర్లను స్థానిక ఎమ్మార్వో గారి ముందు ఉంచగా, ఎమ్మార్వో జరిమానా విధించిన తర్వాత వదిలి వేసినట్లు తెలిపారు. అనుమతి పత్రాలు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని చిట్యాల ఎస్సై శ్రవణ్ కుమార్ హెచ్చరించారు. మైనర్ డ్రైవింగ్ చేస్తే ఓనర్ పై కూడా కేసు నమోదు చేస్తామని, వాహనాలకు  నంబర్ ప్లేట్లు ఉండాలని డ్రైవర్లకు లైసెన్స్ ఉండాలని సూచించారు.





# నాలా కన్వర్షన్ నై

- బొల్లికుంట వద్ద చెన్నారం రోడ్డులో సుమారు ఐదు ఎకరాలతో నాన్ లేఅవుట్ వెంచర్
- వ్యవసాయ భూమిలో చుట్టు ప్రహరీ, టెంపరరీ రోడ్లు, హద్దురాళ్ల తో ప్లాట్లు
- వెంచర్ కు ఓ పేరు పెట్టి ఆకర్షణీయమైన బ్రోచర్ తో మార్కెట్ లోకి
- కొనుగోలుదారులను సంప్రదిస్తున్న ఏజెంట్లు.. ఇప్పటికే 10కిపైగా ప్లాట్లు సేల్
- అయితే వెంచర్ లోని భూమి కనీసం వ్యవసాయేతర భూమిగా మారని వైనం!
- అంతేకాదు వెంచర్ భూమిపై ఇప్పటికీ రియల్టర్లు పాసు బుక్కులు పొందని పరిస్థితి

**అక్షరదర్బార్, వరంగల్**

మామునూరు ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణకు ఇన్నాళ్లు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. ఈ ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణ కోసం ఇటీవల కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. అవసరమైన భూమిని కేటాయిస్తే నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణకు అవసరమైన 253 ఎకరాల భూమిని సేకరించే పనిలో నిమగ్నమైంది. ఇందులో భాగంగా భూములను కోల్పోయే రైతులను ఒప్పించే ప్రక్రియ తుది దశలో ఉన్నట్లు తెలిసింది. ఇదిలా ఉంటే ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణ ప్రకటనతో మామునూరు ప్రాంతంలో ఒక్కసారిగా రియల్ ఎస్టేట్ బిజినెస్ ఊపందుకుంది. రియల్టర్లు జోరు పెంచారు. తమ వ్యాపారాన్ని విస్తృతం చేయటంలో పోటీ పడుతున్నారు. ఈ క్రమంలో మామునూరు సహా ఎయిర్ పోర్ట్ పరిసర గ్రామాల్లోని వ్యవసాయ భూములను కొనుగోలు చేసి వెంచర్లుగా తీర్చిదిద్దుతున్నారు. వీరిలో కొందరు ప్రభుత్వ అనుమతులతో లేఅవుట్ వెంచర్లను రూపొందిస్తుండగా ఎక్కువ మంది నాన్ లేఅవుట్ వెంచర్లను తయారు చేస్తున్నారు. విచిత్రమేమిటంటే కొందరు రియల్టర్లు కనీసం వ్యవసాయ భూములను నాలా కన్వర్షన్ (వ్యవసాయేతర భూములు)గా మార్చకుండానే వెంచర్లను ఏర్పాటు చేసి ప్లాట్లు సేల్ చేస్తున్నారు. ఈ అక్రమ దందాపై అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు.

**- బొల్లికుంట వద్ద..**

వరంగల్ జిల్లా ఖిలావరంగల్ మండలం మామునూరు ప్రాంతంలోని బొల్లికుంట గ్రామం వద్ద ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ వెంచర్లు పోటాపోటీగా వెలుస్తున్నాయి. తాజాగా బొల్లికుంట గ్రామం వద్ద చెన్నారం రోడ్డులో అప్పలోనికుంట సమీపాన కొద్దిరోజుల క్రితం రియల్టర్లు సుమారు 5 ఎకరాల వ్యవసాయ భూమిని వెంచర్ గా తీర్చిదిద్దారు. చెన్నారం రోడ్డు నుంచి వ్యవసాయ భూములకు వెళ్లే రహదారిని తమ వెంచర్ ఎదుట 50 ఫీట్ల వెడల్పుతో తాత్కాలిక రోడ్డు వేసి, వెంచర్ చుట్టూ మూడు వైపుల ప్రహరీ నిర్మించారు. 30 ఫీట్ల వెడల్పుతో రెండు టెంపరరీ రోడ్లు వేసి ఈ వెంచర్ లో హద్దురాళ్లతో 65 ప్లాట్లను ఏర్పాటు చేశారు. ఈ వెంచర్ కు ఒక పేరు పెట్టి 65 ప్లాట్లతో కూడిన మ్యాప్ తో ఆకర్షణీయమైన బ్రోచర్ రూపొందించారు. ఏ నెంబర్ ప్లాట్ లో ఎన్ని గజాల భూమి ఉందనేది ఈ బ్రోచర్ లో పేర్కొన్నారు. దీన్ని మార్కెట్ లో పెట్టి ఏజెంట్ల ద్వారా కొనుగోలుదారులను సంప్రదిస్తున్నారు. ఇప్పటికే ఈ వెంచర్ లో సుమారు పది పన్నెండు ప్లాట్ల సేల్ జరిగినట్లు తెలిసింది. ఏజెంట్లు కొనుగోలుదారులు లైన్లోకి వెళ్లి ఈ వెంచర్ లోని ప్లాట్లను గజానికి రూ.4 వేల నుంచి రూ.5 వేల చొప్పున అమ్మిపెట్టే పనిలో ఉన్నారు.

**- వాస్తవం ఏమిటంటే..**

సుమారు 5 ఎకరాలతో వెలిసిన ఈ వెంచర్ లోని ప్లాట్ల స్థలం కనీసం నాలా కన్వర్షన్ కూడా కాలేదని తెలిసింది. ఇప్పటికీ సదరు వెంచరులోని వ్యవసాయ భూమి దీన్ని వెంచర్ గా చేసిన రియల్టర్ల పేర కూడా లేదని, ఈ భూమికి పాసు బుక్కులను పొంది, ఈ ఐదెకరాలను నాలా కన్వర్షన్ చేయించి, తర్వాత ఇక్కడ ప్లాట్లను కొనుగోలు చేసిన వారి పేర ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయాలనే ఆలోచనలో రియల్టర్లు ఉన్నట్లు తెలిసింది. అయితే నాలా కన్వర్షన్ తర్వాత ఇది నాన్ లేఔట్ వెంచర్ అయినందున సంబంధిత సబ్ రిజిస్ట్రార్ ఈ నాన్ లేఔట్ వెంచర్ లోని ప్లాట్ల రిజిస్ట్రేషన్ కు అంగీకరించాల్సి ఉంది. ఎందుకంటే నాన్ లేఅవుట్ వెంచర్ లోని ప్లాట్లను ప్రభుత్వ నిబంధన ప్రకారం రిజిస్ట్రేషన్ చేసే అవకాశం లేదు. అయితే కొన్ని నాన్ లేఅవుట్ పెంచర్లలోని ప్లాట్లను సబ్ రిజిస్ట్రార్లు కొందరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. సంబంధిత సబ్ రిజిస్ట్రార్ అలా ధైర్యం చేసి ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయాలన్నా... ముందుగా ఈ వెంచర్ లోని ఐదు ఎకరాల భూమిని నాలా కన్వర్షన్ చేయాల్సి ఉంది. ఈ ఐదు ఎకరాల్లో అసైన్డ్ లేదా ఇతర వివాదాస్పద భూమి ఉంటే నాలా కన్వర్షన్ కావడం కూడా కష్టమే. ఇవన్నీ ఇలా ఉంటే దర్జాగా నాలా కన్వర్షన్ కూడా కానీ భూమిని ప్లాట్లుగా చేసి రియల్టర్లు మార్కెట్ లో విక్రయిస్తుండటం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇది మచ్చుకు మాత్రమే. ఈ ప్రాంతంలో ఇలాంటివి మరెన్నో.



# ఇనుగుర్తి అభివృద్ధికి సహకరిస్తా..

- ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి
- ఎంపీ వద్దిరాజు స్వగ్రామం ఇనుగుర్తిలో ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

అక్షర దర్బార్, ఇనుగుర్తి: నాయకులు రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. మంగళవారం ఎంపీ రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగింది. ఇనుగుర్తి, దాని పరిసర గ్రామాలకు చెందిన వేలాదిమంది హర్షధ్వానాలు,జైభీమ్ నినాదాల మధ్య ఎంపీ రవిచంద్ర తన పెద్దన్న వద్దిరాజు కిషన్, ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యేలు మురళీనాయక్, డాక్టర్ రాంచంద్రనాయక్, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ.. మహనీయుడు అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు మాత్రమే కాదని, దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన గొప్పవ్యక్తి అందరివాడని స్పష్టం చేశారు. అంబేద్కర్ లేని రాజ్యాంగాన్ని మనం ఊహించలేమని, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని,అభ్యున్నతిని ఆకాంక్షించిన గొప్ప సామాజిక విప్లవకారులని కొనియాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తనను రెండుసార్లు పెద్దల సభ రాజ్యసభకు పంపారని, ఆయన్ను ఒప్పించి ఇనుగుర్తికి మండల కేంద్రాన్ని తీసుకొచ్చానని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని, కొత్తగా ఏర్పాటైన ఇనుగుర్తిపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఇనుగుర్తిలో వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు తన సొంత స్థలం ఐదెకరాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంటా సంజీవరెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ మర్రి రంగారావు,మాల మహానాడు అధ్యక్షుడు లింగాల రవికుమార్, ఇనుగుర్తి మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి, పప్పుల వెంకన్న, రాం సలీమ్, పింగిళి శ్రీనివాస్, కృష్ణ, పిల్లి సుధాకర్, సావిత్రమ్మ , సునీత,నాగరాజు,ఎల్లయ్య,వెంకన్న, బాబూరావు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ తోనే పేదల సొంతింటి కల సాకారం

- పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్
- నర్సంపేటలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకి మంజూరు పత్రాలు అందజేత

అక్షర దర్బార్, నర్సంపేట : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే పేదల సొంతింటి కళ నెర వేరుతుందని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. మంగళవారం నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 334 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రామానంద్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీలను విడుతల వారీగా అమలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవికుమార్, నాడెం నాగేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.





## చేతివాటం ప్రదర్శిస్తే
# కటకటాలకే..

- ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- సొంత ఇంటి కల ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమని వెల్లడి
- పదేళ్ల పాలనలో ఒక్క ఇల్లు ఇవ్వని ఘనత గత పాలకులదని ధ్వజం
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 336 మందికి మంజూరు పత్రాలు పంపిణీ



అక్షరదర్బార్, ఐనవోలు: పేద ప్రజల జీవితాల్లో నేడు అసలైన పండుగ వాతావరణం కనిపిస్తుందని, ఇంటి కలల సాధం ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమైందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా వర్ధన్నపేట నియోజవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిన క్రమంలో మంగళవారం టెస్కాబ్ చైర్మన్ రవీందర్ రావుతో కలిసి 336 మంది లబ్ధిదారులకు ఐనవోలు మండల కేంద్రలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ మంజూరు పత్రాలను ఎమ్మెల్యే నాగరాజు అందజేశారు. మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 5 మంది లబ్ధిదారులకూ ఎమ్మెల్యే నాగరాజు చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని రైతులకు కలెక్టర్ తో కలిసి ఆయన విత్తనాలు కూడా పంపిణీ చశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఇందిరమ్మ లేని ఇల్లు లేదు, పదేళ్లలో పరిపాలించిన పాలకులు ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ఇప్పట్లో ఎన్నికలు లేవని, అయినా ప్రజల సంక్షేమంపై దృష్టి సారించామని, గెలిచిన మరుసటి రోజు నుంచే ప్రజల్లో ఉంటున్నానని చెప్పారు. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేలా ప్రభుత్వ యంత్రాంగం, ప్రతినిధి బృందం ప్రత్యేక దృష్టి సారించిందని, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఇందిరమ్మ కలలుగన్న ఆశయాలతో ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రుల సహకారంతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ముందుకు వెళుతున్నామని అన్నారు.

ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకులకు, అధికారులకు ఎవరికి ఒక నయా పైసా కూడా ఇవ్వద్దని, ఎవరైనా అడిగినా మీ దగ్గర్లో ఉన్న నాయకులకు, కానీ నా దృష్టికి తీసుకొస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మండల పరిధిలో ఇల్లు లేని నిరుపేదలందరికీ తప్పనిసరిగా ఇల్లు కట్టించే బాధ్యత నాదని, ఎవరు అధైర్య పడద్దని, దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు నిజమైన లబ్ధిదారులకు పంపిణీ చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం రాజీవ్ వికాస పథకాన్ని తీసుకొస్తుందని, రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిందని, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఆరోగ్యశ్రీ నుంచి రూ.10 లక్షలు, ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసిలు ఇప్పించి పేదలకు అండగా ఉంటూ ఇచ్చిన 6 గ్యారెంటీలో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళ్తున్న తరుణంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో దోచుకున్న డబ్బుతో ఆ పార్టీ నేతలు ఎన్నో సోషల్ మీడియా ఛానెల్స్ పెట్టి అనునిత్యం దాడులు చేస్తూ విష ప్రచారంతో పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. ఐనవోలు మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 475 గాను నేడు 336 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. నా గెలుపులో భాగస్వాములైన నాయకులను కాపాడుకునే బాధ్యత నాదే. మీరు నిత్యం ప్రజలతో మమేకమై రండి. వాళ్ల కోసం పని చేయండి. తప్పనిసరిగా వారు మిమ్మల్ని గుర్తిస్తారని ఎమ్మెల్యే అన్నారు. నా నియోజకవర్గ ప్రజలు ఏ సమస్య ఉన్నా నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేస్తే సమస్య తెలియజేసే త్వరితగతన పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు.

## చోరీల నియంత్రణపై
# ఫోకస్ పెట్టండి

- సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించండి
- నేర సమీక్ష సమావేశంలో వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్



అక్షరదర్బార్, హనుమకొండ: పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీల నియంత్రణపై ప్రతి పోలీస్ అధికారి నజర్ పెట్టాలని వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులకు పిలుపు నిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో మంగళవారం నెలవారి నేర సమీక్షా సమావేశం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జరిగింది. వరంగల్ కమిషనరేట్ కు చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా ఆస్తి నేరాలపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకై సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను భాగస్వాములను చేయడంలో సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగహన కల్పించాలని, నేరాలకు సంబంధించి అధికారులు దర్యాప్తు సమయంలో టెక్నాలజీతో పాటు శాస్త్రీయ పద్ధతిలో దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకొని మూగజీవాల రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు, పండుగ వేళ దర్గాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలని అన్నారు. వరంగల్ కు ఉన్న కీర్తి ప్రతిష్ఠలకు తగ్గట్లుగా పోలీసింగ్ వుండాలని, ప్రతి పోలీస్ బేసిక్ పోలీసింగ్ పై దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, అంకిత్‌కుమార్, జనగామ ఏఎస్పీ చైతన్య, అదనపు డీసీపీలు రవి, సురేష్‌కుమార్‌తో పాటు ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సు తనిఖీ

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఆధారంగా రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించిన భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం భూపాలపల్లి మండలం, వజినేపల్లి గ్రామంలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సును ఆకస్మిక తనిఖీ చేసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంపై ఏప్రిల్ మాసంలో అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. అనంతరం రేగొండ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి విజ్ఞాపనలు, సలహాలు, సూచనలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గిర్దావర్ రామస్వామి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఇచ్చిన మాట
# నిలబెట్టుకున్న ప్రభుత్వం

పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



అక్షర దర్బార్, నెక్కొండ : ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. నెక్కొండ మండలంలోని రెడ్లవాడ, గొట్లకొండ, మహబూబ్ నాయక్ తండా, పిట్టకాల బోడుతండ గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాలను పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ గారు, పట్టణ అధ్యక్షులు హరి ప్రసాద్ గారు, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహాన్, మార్కెట్ డైరెక్టర్ దూదిమెట్ల కొమరయ్య గారు, రావుల మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీపురంలో రెవెన్యూ సదస్సు

అక్షర దర్బార్, పరకాల : పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో తహసీల్దార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్డ్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తామని తద్వారా భూమి గుర్తింపునకు అవకాశం కలుగుతుందని తెలిపారు. రైతులకు సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు.



# రైతు భరోసాను విడుదల చేయాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్
- వరంగల్ కలెక్టరేట్ ముందు ధర్నా

అక్షర దర్బార్, వరంగల్ : రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వరంగల్ కలెక్టర్ కార్యాలయం ముందు రైతు భరోసా చేయాలని ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి సాగర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో చేరుతున్నామని ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ 2024-25లో ప్రీమియం చెల్లించకపోవడం వల్ల రైతు బీమా పరిహారం తెలంగాణకు రాలేదని తెలిపారు. కనీసం 2025-26లోనైనా కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రీమియం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చింత మల్ల రంగయ్య, జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు, జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు ఇస్లావత్ నెహ్రూ, శ్రీనివాస రెడ్డి, కొంగర నరసింహ స్వామి, కోడెం రమేష్ మంద అఖిల్, ఈసంపల్లి మహేందర్, లక్ష్మరాజు, పస్తం ఎల్లయ్య ఇజ్జగిరి కనకమల్లు, కొండ్లె మల్లయ్య,అక్కపెళ్లి సుధాకర్ గొర్రె సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు





అక్షర దర్బార్ Voice of the people


# హక్కులు కల్పించి పట్టాలు ఇస్తాం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- బుద్ధారం గ్రామంలో రెవెన్యూ సదస్సు
- హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



అక్షరదర్బార్, గణపురం: దున్నుకునే వాళ్లకే అన్ని హక్కులు కల్పించి పట్టాలు ఇస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండలం బుద్దారం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు తమ భూములకు సంబంధించిన సమస్యపై దరఖాస్తులు ఇవ్వాలని, ఇచ్చిన దరఖాస్తు ఆధారంగా తహసీల్దార్ విచారణ నిర్వహించి పట్టా జారీ చేస్తారని తెలిపారు. తహసీల్దార్ పనిచేయకపోతే, ఆర్డీఓకు, కలెక్టర్ కు ఫిర్యాదు చేయొచ్చని, వీళ్లు కూడా పరిష్కరించకపోతే ప్రభుత్వం ఉచిత సేవలతో ల్యాండ్ ట్రిబ్యునల్ కు వెళ్లడానికి భూ భారతి చట్టంలో అవకాశం కల్పించిందని అన్నారు. భూ భారతిలో పట్టాలు ఇచ్చి హక్కులు కల్పిస్తామని తెలిపారు. ప్రజలు భూ భారతి సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సర్వే నెంబర్ లో రెండెకరాల భూమి ఉంటే ఒక ఎకరం మాత్రమే నమోదు జరిగిందని, మిగతాది సర్వే నంబర్లు నమోదుగాక రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. మనభూమి వేరొకళ్ళు దున్నుకుంటుంటే ఎవరికి చెప్పినా ప్రయోజనం లేకుండా పోయిందని, అలాంటి సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వం తెచ్చిన ధరణిని రద్దు చేసి భూ మాత చట్టం తెచ్చినట్లు తెలిపారు రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పిన విధంగా ధరణి రద్దు చేసి ప్రజలకు ఉపయోగపడే పారదర్శకమైన భూ భారతి చట్టం తీసుకొస్తామని ప్రకటించారని, ఆ మేరకు శాసన సభ ఆమోదం ద్వారా ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు వివరించారు. ఒక రూపాయి లంచం లేకుండా, ఎలాంటి అవినీతికి అవకాశం లేకుండా పారదర్శకంగా పట్టాలిచ్చే కార్యక్రమం భూభారతి చట్టం ద్వారా చేపడుతున్నామని, ప్రజలు పట్టా పాసు పుస్తకాలు తీసుకొని రైతు భరోసా, రైతు బీమా, బ్యాంకు రుణాలు పొందాలని ఆయన సూచించారు. రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి గ్రామ పాలన అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు జరుగుతాయని స్పష్టం చేశారు. జూన్ 3 నుంచి 20 తేదీ వరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని అన్నారు. రెవెన్యూ అధికారులు షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాలకు వస్తారని, భూ భారతి రెవెన్యూ సందస్సులలో సమస్యలపై ప్రజలు దరఖాస్తులు పూర్తి చేసి ఇవ్వాలని ఆయన సూచించారు. విచారణ తదుపరి సమస్యలు పరిష్కారానికి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, సింగిల్ విండో అధ్యక్షుడు కుమార్ యాదవ్, డీసీఎమ్మెస్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన. ముందస్తు జాగ్రత్తలపై వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పంచాయతి రాజ్, డిఆర్డీఓ, విద్యా, ఆర్ డబ్ల్యూఎస్, సంక్షేమ శాఖల అధికారులు, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వ్యాధి ప్రబలిన తర్వాత చికిత్సలు చేయడం కంటే వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చాలా ముఖ్యమని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అన్ని వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు. ప్రతి శుక్రవారం ప్రతి కుటుంబం తప్పని సరిగా డ్రై డే పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా నవీన్, ఆసుపత్రుల సమన్వయ అధికారి డా శ్రీకాంత్, డిపిఒ వీరభద్రయ్య, డిఆర్డీఓ బాలకృష్ణ, బిసి సంక్షేమ అధికారి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం మరింత ఆలస్యం..!

- ఒకే ఇంట్లో ఇద్దరు ముగ్గురు దరఖాస్తు
- అర్హుల లిస్టులో ఉద్యోగస్తులు కూడా..
- మళ్లీ వడబోత తర్వాతే అర్హుల ప్రకటన
- ఆలస్యమైనా అర్హులకే న్యాయం జరగాలి
- తొలివిడత అర్హుల జాబితాపై సమగ్ర విచారణ




అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం కోసం ప్రభుత్వం ఊహించిన దాని కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి.. తొలివిడత జాబితాలో నిజమైన అర్హులకు లబ్ధి చేకూరేలా.. ఎంపిక ఉండాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది ఈ క్రమంలోనే రాజీవ్ యువ వికాసం మరింత ఆలస్యం అయ్యేటట్లు అవగతం అవుతుంది. ఆలస్యమైనా కూడా నిజమైన అర్హులకే తొలి జాబితాలో చోటు దక్కాలని ప్రభుత్వం కరాకండిగా జిల్లా కలెక్టర్లను ఆదేశించడంతో ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. కానీ గ్రామస్థాయిలో పైరవీలకు లోబడి మండల స్థాయి అధికారులు చోట మోటా రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు మండల అధికారులకు ఒత్తిడిలకు లోనే అవుతున్నారు, ఈ నేపథ్యంలో పలు అక్రమాలకు తావిస్తోంది. ఉద్యోగస్తులకు ఉన్నత శ్రేణి వర్గాలకు సంపన్నులకు పైరవీకారులకు మొదటి విడత జాబితాలో చోటు దక్కినట్లు ఉన్నతాధికారులకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. ఒకే ఇంట్లో ఇద్దరు ముగ్గురు దరఖాస్తులు చేయడంతో.. ఎంపిక ప్రక్రియ మరింత ఆలస్యం అవటానికి కారణమయ్యింది. ప్రతిపక్షాలకు విమర్శించే అవకాశం ఇవ్వకుండా రాజీవ్ యువ వికాసం పథకం పారదర్శకంగా ఎంపిక చేయాలని జిల్లా అధికార యంత్రాంగం మళ్లీ వడబోత కార్యక్రమాన్ని చేపట్టింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు రాజీవ్ యువ వికాసం. ఇందిరమ్మ ఇండ్ల జాబితా విడుదల చేయాలని భావించటం లేదు దీనివల్ల ప్రభుత్వానికి లాభం కంటే నష్టమే అధికంగా ఉంటుందని భావించి ఆలస్యమైన నిజమైన అర్హులకే ప్రభుత్వ ఫలాలు అందాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది అని తెలుస్తోంది.

# పునరావృతమైతే సహించేది లేదు

- మల్లక్కపేట ఆలయంపై అధికారుల నజర్
- ఆలయంలో అక్రమాలపై హెచ్చరించిన అధికారులు



అక్షర దర్బార్, పరకాల : పరకాల మండలం మల్లక్కపేట అభయాంజనేయ స్వామి ఆలయంపై 'అక్షర దర్బార్' పత్రికలో ప్రచురితమైన "జగన్నాటకం" అనే కథనం ఉమ్మడి జిల్లాలో చర్చనీయాంశమైంది. దీనిపై ఆలయ ఈవో వెంకటయ్య, పూజారి, జూనియర్ అసిస్టెంట్ ను వివరణ కోరడంతో వారు సంజాయిషీ ఇచ్చినట్లు తెలిసింది. ఆ కథనంపై జిల్లా అధికారులు సీరియస్ అవడంతో మంగళవారం ఆలయ ఈవో వెంకటయ్యతో పాటు ఆలయ చైర్మన్ అంబీరు మహేందర్, పాలకమండలి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి దీనిపై ఆలయ అర్చకులు, జూనియర్ అసిస్టెంట్ ను మందలించారు. మళ్లీ పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలిసింది. అదేవిధంగా ఆలయ సిబ్బందిపై కూడా సమయపాలన పాటించడం లేదని ఈవో హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాఫీలు అందజేత

**మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఏడుకొండ రవీందర్ గౌడ్**



అక్షర దర్బార్,ఆత్మకూర్: పేద బడుగు బలహీన వర్గాలను గుర్తించి, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేయడమే లక్ష్యంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ తీసుకొని అందజేస్తున్నట్లు మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామములో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామన్నారు. గత ప్రభుత్వాలు ఇండ్లు ఇస్తానని నిరుపేదలను మోసం చేసిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూర రాజేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరే బాలకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ గడ్డి రమా కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి అనూష, తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్ళపల్లిలో 'రైతు నేస్తం' ప్రారంభం



అక్షర దర్బార్, మొగుళ్ళ పల్లి: గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తనం అనే కార్యక్రమంలో భాగంగా మొగుల్లపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో మంగళవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నునావత్ వీరు నాయక్, ఎడిఏ నేరెళ్ళ రమేశ్, బైరి రాజు, శాస్త్రవేత్త పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. నాణ్యమైన విత్తనం నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి, పి. సురేందర్ రెడ్డి పాల్గొన్నారు,





# నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం

- **రైతు వేదికలో విత్తన పంపిణీ**

అక్షర దర్బార్, పరకాల : జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో పంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం "నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా నడికూడ మండల రైతు వేదికలో విత్తన పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. అర్చన వ్యవసాయ శాస్త్రవేత్త (వ్యవసాయ కళాశాల ,వరంగల్), పరకాల ఏ ఎం సి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు మండల వ్యవసాయ అధికారి పోరిక. జై సింగ్, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రశాంత్, ప్రదీప్ రామకృష్ణ పాల్గొన్నారు.

**బీజేపీ పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శులుగా**

# పురుషోత్తం, తిరుపతి

అక్షర దర్బార్, పరకాల : బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులుగా సంగా పురుషోత్తం, పాలకుర్తి తిరుపతిని నియమించినట్లు బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ తెలిపారు. కాగా, తమ నియామకానికి కృషి చేసిన బీజేపీ నాయకులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.






# వరద ముప్పు నుంచి రక్షించండి

- **మాజీ కౌన్సిలర్ పూర్ణాచారి**
- **9వ వార్డు సమస్యలపై కమిషనర్ కు వినతిపత్రం**



అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో 9వ వార్డులో డ్రైనేజీ, రోడ్ల సమస్యను పరిష్కరించాలని పరకాల మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్ కు మంగళవారం 9వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి ఆధ్వర్యంలో కాలనీవాసులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పూర్ణ చారి మాట్లాడుతూ గతంలో పరకాల పట్టణంలోని శ్రీనివాస కాలనీ వర్షాలతో తీవ్ర ఇబ్బందులు గురయ్యామని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యేతో మొరపెట్టుకుంటే దామరచెరువు మత్తడి కాల్వ నిర్మాణం చేపట్టామని దానిలో చుట్టుపక్కల నివాసం ఉంటున్న వారు చెత్తాచెదారం వేయడంతో మత్తడి కాలువ పూడికతో డ్రైనేజీ నీళ్లు పోకుండా ఉందని, దానిని మున్సిపల్ కమిషనర్ చెత్తాచెదారంతో ఉన్న మత్తడి కాలువను క్లీన్ చేయాలని కోరారు. అదేవిధంగా సైడ్ డ్రైనేజీలను కూడా త్వరగా పూర్తి గా క్లీన్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బూర వెంకటేశ్వర్లు, వావిలాల రాజయ్య, సామల బిక్షపతి, రమేష్ , శ్యామ్, వెంకట్రాజ్యం, బిక్షపతి యాదవ్, శ్రీనివాస్, సుధీర్ , రాజన్న, పవన్, నరేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల ఉపాధ్యక్షుడిగా కిషన్ రావు



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : బీజేపీ మొగులపల్లి మండల ఉపాధ్యక్షుడిగా బల్గూరి కిషన్ రావును ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు మోర వేణు గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఉపాధ్యక్షుడిగా బల్గూరి కిషన్ రావు, రాస భిక్షపతి తెప్పరాజు అన్నం రజిత శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శిలుగా బండారి శ్రీనివాస్, అరికాంతపు కృష్ణారెడ్డి, కార్యదర్శిలుగా పులి భాస్కర్ రెడ్డి వైనాల ప్రియాంక శివకుమార్ ఎలిగేటి తిరుపతి కక్కర్ల వీరన్న, కోశాధికారిగా వంగ రవిని ప్రకటించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్ర రెడ్డి బిజెపి మాజీ మండల అధ్యక్షులు చెవ్వ శేషగిరి మాజీ జెడ్పిటిసి కుమ్మరి సారయ్య బిజెపి జిల్లా కార్యదర్శి అన్నం శ్రీనివాస్ బిజెపి మాజీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు బండారు రవీందర్ పర్ల పెల్లి వేముల పల్లి ఎంపిటిసి గాజుల రజిత మల్లయ్య దొంగల రాజయ్య కృతజ్ఞతలు తెలిపారు,

# విద్యుత్ షాకుతో వివాహిత మృతి

అక్షర దర్బార్, తొర్రూరు :విద్యుత్ షాకుతో వివాహిత మృతి చెందిన ఘటన మంగళవారం తొర్రూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని పత్తేపురం గ్రామానికి చెందిన ఓరుగంటి శైలజ (35) తొర్రూరు మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఓ ఇంట్లో పనిమనిషిగా చేస్తోంది. ఉదయం బట్టలు ఆరేస్తుండగా ఇనుప తీగకు సర్వీస్ వైరు ఉండడంతో షాకుకు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఇంటి యజమానిపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు మృతదేహంతో ఇంటి ఎదుట ఆందోళన చేపట్టారు. మృతురాలికి భర్త వీరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాంజీ నాయక్ తెలిపారు.

# తల్లితో వివాహేతర సంబంధం

- **కూతురిపై లైంగిక దాడి**
- **ప్రియుడికి సహకరించిన తల్లి**
- **నిలదీసిన గ్రామస్తులపై కత్తులతో దాడికి యత్నం**
- **పోలీసుల అదుపులో నిందితులు?**



అక్షరదర్బార్, మొగుళ్లపల్లి: తల్లితో అక్రమ సంబంధం పెట్టుకున్న వ్యక్తి ఆమె కూతురిపై కన్నేశాడు. దీంతో ప్రియుడి కోరికను తీర్చేందుకు ప్రియురాలు తన కూతురిని బలి చేసిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మేదరమట్ల గ్రామంలో చోటుచేసుకుంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం మేదరమట్ల గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి టేకుమట్ల మండలం అంకుశాపురం గ్రామానికి చెందిన ఓ మహిళతో 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు జన్మించారు. అయితే 5 ఏళ్ల క్రితం ఆ వ్యక్తి మొగుళ్లపల్లి మండలంలోని అంకుశాపురం గ్రామంలో బైక్ పై నుంచి వెళుతూ కింద జారి పడగా తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయన చనిపోయాక భార్య కూలి పనులు చేసుకుంటూ తన చిన్న కుమార్తెతో మేదరమట్ల గ్రామంలో జీవనాన్ని కొనసాగిస్తూ.. పెద్ద కుమార్తెను తన తల్లి గారి ఇంటి వద్ద ఉంచింది. ఈ క్రమంలో మేదరమట్ల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి భార్య ఎనిమిదేళ్ల క్రితం చనిపోవడంతో.. ఒంటరిగా ఉన్న ఆయన కూతురుతో ఉంటున్న మహిళపై కన్నేశాడు. ఆమెతో వివాహేతర సంబంధం పెట్టుకుని ఆమె చిన్న కూతురుపైనా కన్నేశాడు. దీంతో ప్రియుడి కోరికను ఎలాగైనా తీర్చాలని, కన్న కూతురిని ప్రియుడి వద్దకు పంపింది. ఆ మైనర్ బాలిక ఒప్పుకోకపోవడంతో.. ఆ బాలిక కాళ్లను తాళ్లతో మంచానికి కట్టివేసి.. బాలిక వెంట్రుకలను బలవంతంగా తల్లి గట్టిగా వెనక్కి లాగి పట్టుకోగా.. నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ బాలికపై ప్రియుడు లైంగిక దాడి చేశాడు.. ఇష్టమొచ్చినట్లు ఆ బాలికను కొరుకుతూ.. నరకం చూపిస్తూ, అత్యాచారం చేసి, విపరీతంగా కొట్టి.. వారం రోజుల క్రితం ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయారు. సోమవారం రాత్రి తిరిగి ఇంటికి వచ్చారని, ఈ విషయం బయటకు పొక్కడంతో.. గ్రామస్తులు వారిని నిలదీయగా.. గ్రామస్తులపై కత్తులతో దాడి చేసేందుకు వారు యత్నించారని తెలిసింది. దీంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారని, రంగంలోకి దిగిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. లైంగిక దాడికి గురైన ఆ మైనర్ బాలిక చికిత్స పొందుతున్నట్లు గ్రామస్తులు మీడియాకు సమాచారం అందించారు. తల్లే కన్న కూతురిని కామాంధుడికి బలిచ్చేందుకు సిద్ధమైన ఈ సంఘటన ప్రతి ఒక్కరిని కలచివేస్తుంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు తెలిసింది.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915